# మద్యానికి బానిసై.. కత్తితో గొంతుకోసుకొని యువకుడి ఆత్మహత్య



మృతుడు శ్రీరామ్ (ఫైల్)

గచ్చిబౌలి, అక్టోబరు 13, ప్రభాతవార్త : మద్యానికి బానిసైన ఓ యువకుడు మానసిక ఇబ్బందులతో బాధపడుతూ కత్తితో గొంతు కోసు కొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మణికొండ పంచవటి కాలనీలో రమణమూర్తి, పద్మ దంపతులు తమ కుటుంబంతో నివాసం ఉంటున్నారు. వీరి కుమారుడు కె.శ్రీరామ్(27) గతంలో వ్యాపారం చేసి నష్టాలతో మద్యానికి బానిసగా మారాడు. గత కొన్ని సంవత్సరాలుగా మద్యం తాగుతూ ఇంట్లో వాళ్లతో గొడవకు దిగుతూ, ఇంట్లో ఉన్న వస్తువులను పగుల గొడుతూ మతిస్థితితం లేకుండా ప్రవర్తిస్తున్నాడు. గత ఐదు రోజుల క్రితం సైతం మానసిక ఇబ్బందులతో తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఇంట్లో ఉన్న టివి, సెల్‌ఫోన్‌ను పగులగొట్టాడు. ఈ క్రమంలో బుధవారం బయటకు వెళ్లిన శ్రీరామ్ మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. రాత్రి తల్లిదండ్రులు రమణమూర్తి, పద్మలతో వాగ్వాదానికి దిగాడు. అనంతరం తన గదిలోకి వెళ్లిపోయిన శ్రీరామ్ 5.50 ప్రాంతంలో తన గది నుంచి బయటకు వచ్చి కత్తితో గొంతు కోసుకున్నాడు. తల్లిదండ్రులు ఆపేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోగా, కత్తిగాటు బలంగా ఉండడంతో తీవ్ర రక్తస్రావమైంది. వెంటనే రమణమూర్తి తన సోదరుడు శరత్‌బాబుకు సమాచారం అందించగా, కుటుంబ సభ్యులు శ్రీరామ్‌ను ఆసుపత్రికి తరలించారు. అప్పటికే శ్రీరామ్ మృతిచెందినట్లు డాక్టర్లు ధృవీక రించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు.



హైదరాబాద్ వార్త

## స్నేహితుడికి ఇంట్లో ఆశ్రయమిస్తే..భార్యపై కన్నేశాడు

హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త : స్నేహం ముసుగులో తోటి మిత్రుడి భార్యను బెదిరించి తన కోరిక తీర్చుకునేందుకు యత్నించిన యువకుడిని హైదరాబాద్ షీ బృందం పోలీసులు అరెస్టు చేశారు. నగరానికి చెందిన అబ్దుల్ సల్మాన్‌కు మరో యువకుడి మిత్రుడు. వారి మధ్య ఉన్న స్నేహం కారణంగా తన ఇంట్లోనే మిత్రుడు సల్మాన్‌కు ఆశ్రయమిచ్చారు. అయితే..సల్మాన్ రహస్య కెమెరా ద్వారా తన మిత్రుడి భార్యతో ఉండగా..ఆ దృశ్యాలు చిత్రీకరించాడు. వాటిని మిత్రుడి భార్యకు చూపి తన కోరిక తీర్చమని అడిగాడు. లేకపోతే చిత్రీకరించిన దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తానని బెదిరించాడు. దీంతో బాధితురాలు షీ బృందం పోలీసులకు ఫిర్యాదు చేసింది. రంగం లోకి దిగిన పోలీసులు అన్ని ఆధారాలు సేకరించి నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు.

## గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షకు పకబ్బందీగా ఏర్పాట్లు

### జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త : గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షలు పకబ్బందీగా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. ఈమేరకు గురువారం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోని శంకర్‌జీ సమావేశమందిరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 106పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని 51, 851మంది అభ్యర్థులు ఈపరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షకు 29రూట్లలో 29మంది ఆఫీసర్లను 106మంది అసిస్టెంట్ లైజన్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఉన్న జిరాక్స్ షాపులను మూసివేయాలని అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలవుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు అంతరాయం కలుగకుండా ఆర్టీసి బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. ఓఎంఆర్ షీట్‌పైన బ్లూలేదా బ్లాక్‌బాల్ పాయింట్ పెన్ను మాత్రమే వాడాలన్నారు. అన్ని ఛీప్ సూపరిడెంట్ రూమ్స్‌లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అంగవైకల్యం ఉన్న అభ్యర్థులకు గ్రౌండ్ ఫ్లోర్‌లోనే వారికి సీటు కేటాయించాలన్నారు. ప్రవేశద్వారం వద్ద బయోమెట్రిక్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఉదయం 8.30గంటల నుంచి 10.15గంటలవరకు మాత్రమే అనుమతిస్తారని హాల్ టికెట్‌తో పాటు ఒరిజినల్ ఐడీ ప్రూఫ్ (ఆధార్, పాన్, ఓటర్ ఐడీ, ప్రభుత్వ ఉద్యోగి ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, పాసుపోర్టు )తమ వెంట తీసుకురావాలన్నారు. అలాగే బూట్లతో కాకుండా చెప్పులు మాత్రమే వేసుకొని రావాలన్నారు. మొబైల్ ఫోన్లు, క్యాలికులెటర్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ పరీక్షా కేంద్రాలకు అనుమతించరని తెలిపారు. డిఆర్ఓ సూర్యలత, అదనపు డిసిపి బాపూరావు, ఆర్టీసి ప్రాంతీయ మేనేజర్ వెంకన్న పాల్గొన్నారు.



- తరచూ దెబ్బతింటున్న నగర రహదారులు
- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
- చర్యలు తీసుకోవడంలో బల్దియా వైఫల్యం

## సెలార్ల వ్యర్థ జలాలు రోడ్లపైకి వదిలివేత

హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త : గ్రేటర్‌లో రోడ్ల నిర్మాణం, మరమ్మతులు తదితర పనులకు జిహెచ్ఎంసి ఏటా వందల కోట్లు రూపాయలు ఖర్చు చేస్తోంది. ఇది ఒకవైపు దృశ్యం..ప్రైవేటు మాల్స్, బడాబాబులు తమ సంస్థలు, అపార్టుమెంట్లు, ఇళ్ల నుంచి వ్యర్థ జలాలను రోడ్లపై యథేచ్ఛగా వదులుతున్నాయి. ఇది మరో వైపు చిత్రం. దీంతో వందలాది కోట్ల రూపాయలు బూడితలో పోసిన పన్నీరు చందమవుతున్నాయి. రోడ్ల అందం మూణ్నాళ్ల ముచ్చటే అవుతోంది. అధ్వాన్నంగా మారుతున్న రోడ్లతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు.రోడ్లపైకి వృథా నీటిని వదులుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో జిహెచ్ఎంసి విఫలమవుతోంది. దీంతో ఆడపాదడపా ప్రజలు ఫిర్యాదుల మేరకు అధికారులు కొన్ని చర్యలు తీసుకుంటున్నా బేఖాతర్ చేస్తూ తిరిగి అవే ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. ఇందుకు ఉదాహరణంగా పంజగుట్ట చౌరస్తా సమీపంలోని ఒక మాల్స్ నిర్వాహకులు తమ సెల్లార్లలో చేరిననీటిని మోటర్ పంప్స్‌తో తోడి యథేచ్ఛగా రోడ్లపై వదులుతున్నారు. పగటిపూటైతే అందరికి తెలుస్తుందని, అర్థరాత్రిళ్లు ఈ పనులకు పాల్పడుతున్నారు. రాత్రి వేళ రోడ్లపై నీరు నిలిచి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

**ప్రకటనలు ఘనం..చర్యలు శూన్యం :** –రోడ్ల కోసం ఏటా వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న జిహెచ్ఎంసి అధ్వాన రహదారులతో వీఐపీలు, సినీ ప్రముఖులు ఇతర సెలబ్రిటీలు ప్రమాదాల బారిన పడ్డప్పుడు హడావుడి చేసినా అనంతరం ఈ విషయం మరచిపోతోంది.

- పలు ప్రైవేటు సంస్థలు, మాల్స్‌తో పాటు బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ తదితర సంపన్న ప్రాంతాల్లో ఇళ్లలో కార్లు కడిగిన నీళ్లు సైతం రోడ్లపై వదులుండటాన్ని గతంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిహెచ్ఎంసి కమిషన్లు గుర్తించి అవాక్కయ్యారు. ఇలాంటి ఘటనలు జరగకుండా భారీ పెనాల్టీలు విధించడంతోపాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకటి, రెండు సందర్భాల్లో కఠినంగా వ్యవహరించినా, క్రమేపీ ఆ సంగతి మరిచిపోయారు. ఈ నేపథ్యంలో మళ్లీ రోడ్లపై యథేచ్ఛగా వ్యర్థజలాలు వదులుతున్నారు.
- నెల రోజుల క్రితం ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల తో పం జగుట్టలోని మాల్స్ తమ సెల్లార్లలోని నిల్వ నీటిని మోటార్ల ద్వా రా తోడి రోడ్లపైకి వదులుతుండ టం గురించి మోటర్ల సీజ్ చేశారు. నెల తిరక్కముందే తిరి గి అవి రోడ్లపై వ్యర్థజలాలు వదులు తున్నాయి. ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇలాం టి ఘటనలు కేవలం పంజగు ట్టకే పరిమితం కాలేదు.
- నగరంలోని అనేక ప్రాంతాల్లో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. దీంతో నైట్ డ్యూటీలు చేసే ఇళ్లకు వెళ్లేవారు, ఇళ్ల నుంచి నైట్ డ్యూటీలకు వెళ్లే వారు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఒక పర్యాయం చర్యలు తీసుకున్న బల్దియా అధికారులు తిరిగి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



మోటార్ సహాయంలో సెల్లార్‌లోని నీటిని తోడుతున్న దృశ్యం

# దంచికొట్టిన వాన..

- నగరమంతా జలమయం..
- లోతట్టు ప్రాంతాలలో నీట మునిగిన ఇండ్లు
- వరద ఉధృతికి కొట్టుకుపోయిన రోడ్డు, ద్విచక్రవాహనాలు



చెరువులా తలపిస్తున్న దూలపల్లి రహదారి, సహాయక చర్యలు చేపడుతున్న పోలీసులు

పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త : రాజధాని హైదరాబాద్‌లో బుధవారం రాత్రి ఉరుములు, మెరుపులతో నగరమంతా కుండపోత వర్షం కురిసింది. గంట వ్యవధిలో కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్‌లో 10 సెం.మీ వర్షపాతం నమోదైంది. పెద్దఅంబర్‌పేట్, పేట్‌బషీరాబాద్,జీడిమెట్ల, కుత్బుల్లాపూర్ ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. ఫతేనగర్, దీన్‌దయాల్‌నగర్, ఖైరతాబాద్, పంజాగుట్ట, మెహదీపట్నం, అమీర్‌పేట్, మైత్రివనం, జూబ్లిహిల్స్, నాంపల్లి హిమాయత్‌నగర్, హయత్‌నగర్, కృష్ణానగర్, ఎల్బీనగర్, బోరబండ తదితర ప్రాంతాలలో కాలనీలు, బస్తీలు జలమయమయ్యాయి. ఈ వర్షం బీభత్సవానికి రోడ్లు, వాహనాలు కొట్టుకుపోయాయి. కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ళ పరిధిలోని లోతట్టు ప్రాంతాలన్ని కురుస్తున్న వర్షాలకు పూర్తిగా వరదనీటితో నిండిపోయాయి. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి చౌరస్తా నుంచి దూలపల్లి గ్రామంకు వెళ్లే ప్రధాన రహదారి మార్గమధ్యంలో ఉన్న కల్వర్టు గతంలో వరదనీటికి కొట్టుకుపోవడంతో ఇప్పుడు ప్రమాదకరంగా మారింది. ఎగువన ఉన్న లింగం చెరువు, మొగుళ్ల చెరువు, తుమార్ చెరువులు అలుగు పొంగిపొర్లడంతో కొంపల్లి అపర్ణాఫాం గ్రోస్ కాలనీ పూర్తిగా జలమయంగా మారింది. దీంతో కొంపల్లి బ్రిడ్జి వద్ద వరద నీరు చేరడంతో ప్రధాన జాతీయ రహదారి–44పై వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయి తెల్లవారుజామున దాదాపు 5గంటల పాటు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దూలపల్లి కల్వర్టు వద్ద రహదారిపై ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఉదయం వేళలో కల్వర్టును దాటేందుకు ప్రయత్నించిన డీసీఎం, ఆటో చక్రాలు గుంతల్లో చిక్కుకొని అక్కడికక్కడే విరిగిపోయాయి. ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. పేట్‌బషీరాబాద్ పోలీసులు, అల్వాల్ ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని గుంతల్లో చిక్కుకుని రహదారికి అడ్డుగా నిలిచిన వాహనాలను బయటకు తీసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు.

**జలమయంగా కాలనీలు :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అపర్ణాఫాం గ్రోస్‌తో పాటు కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని కుత్బుల్లాపూర్ డివిజన్, చింతల్, రుక్మిణి ఎస్టేట్, ప్రశాంత్‌నగర్, శివారెడ్డినగర్, వెంకటేశ్వరనగర్, సాయినగర్, వెంకన్నహిల్స్, శ్రీనివాస్‌నగర్, కాకతీయనగర్, మాణిక్యనగర్, ద్వారకానగర్, పాపయ్యయాదవ్‌నగర్, రాంరెడ్డినగర్‌తో పాటు జడిమెట్ల డివిజన్ రాఘవేంద్రనగర్, గాయత్రినగర్, ఎన్‌సీఎల్ కాలనీ, క్వాంటన్ పార్కు, శ్రీనివెంచర్, పేట్‌బషీరాబాద్ గ్రామం, మీనాక్షి ఎస్టేట్స్, స్ప్రింగ్‌ఫీల్డ్ కాలనీ, అంగడిపేట్ గ్రామాలు పూర్తిగాజలమయంగా మారాయి. ఫాక్స్ సాగర్ చెరువు సమీపంలో వరదనీటిని ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు సంబంధిత ఇరిగేషన్, లేక్‌అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

**జలదిగ్బంధంతో సహాయక చర్యలు :** వర్షం కారణంగా వరద ఉధృతితో పలు ప్రాంతాలన్ని పూర్తిగా జలమయంగా మారాయి. దీంతో అపార్ట్‌మెంట్‌వాసులు, కాలనీవాసులు వరద ఉధృతి తగ్గకపోవడంతో ఎవరూ బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. ఎమ్మెల్యే కెపి వివేకానంద్, టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, పేట్‌బషీరాబాద్, అల్వాల్ ట్రాఫిక్ పోలీసులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకున్నారు.

## బౌద్ధ మతం దేశానికి పుట్టినిల్లు



మహేంద్రహిల్స్‌లో మహాబోధి విద్యాలయ కేంద్ర ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 13, ప్రభాతవార్త : దేశానికి బౌద్ధ మతం పుట్టినిల్లులాంటిదని, దేశంలో బౌద్ధ మతాన్ని మరింత అభివృద్ధి పర్చేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని కేంద్ర కేంద్ర పర్యాటక, సాంస్కృతి శాఖల మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. గురువారం సికింద్రాబాద్ మహేంద్రహిల్స్‌లోని మహాబోధిలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాబోధి విద్యాలయ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. మహేంద్రహిల్స్‌లో నిర్మించిన మహాబోధి విద్యాలయం అద్భుతంగా ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా బౌద్ధ మత గొప్పతనాన్ని తెలియజేయాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కరోనా విపత్కర సమయంలో బౌద్ధ బిక్షువులను ఆధుకోవడంతో పాటు వారు చేసిన సేవలు మరువలేనివన్నారు. బౌద్ధ మతానికి సంబంధించిన ఆధ్యాత్మికత కేంద్రాలను మరింత అభివృద్ధిపర్చేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారన్నారు. ప్రపంచ వ్యాప్త ంగా ఉన్న బౌద్ధ మతస్థులకు భారత దేశం కేంద్ర బిందువుగా నిలిచిందన్నారు. బిహార్, ఉత్తరప్రదేశ్, లద్దాక్ ప్రాంతాల్లో మూడు బౌద్ధ బిక్ష విద్యాలయాలు కేంద్ర ప్రభుత్వం నెలకోల్పిందన్నారు. రాబోయే రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో విశ్వ విద్యాలయాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ, మహంకాలి జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్యామ్ సుందర్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాని, ఐపిఎస్ అధికారి అంజనేయ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బుద్ధ భవన్ ప్రాజెక్టు స్పెషల్ ఆఫీసర్, ప్రముఖ జర్నలిస్టు మల్లెపల్లి లక్ష్మయ్య, మహాబోధి హైదరాబాద్ డైరెక్టర్ బిక్షు సుగతానంద, మహాబోధి సొసైటీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బిక్షు ఆనంద, మహాబోధి సంస్థ ప్రతినిధులు సదానంద రెడ్డి, గంగాధర్, మురళీధర్ రెడ్డి, బిజెపి నాయకురాలు రజనీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరదలతో జంట జలాశయాల గేట్లు ఎత్తిన అధికారులు

నార్సింగి, అక్టోబర్ 13, ప్రభాతవార్త : తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహా నగర శివారుల్లో ఉన్న జంట జలాశయాలకు పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరింది. ఈ జలాశయాల ఎగువ ప్రాంతాలైనా శంకర్‌పల్లి, మోమిన్‌పేట్, చేవెళ్ల, మొయినాబాద్ మండలాల్లో నుంచి వాగులు ఉప్పొంగి పారుతూ వచ్చి గండిపేట్, హిమాయత్ సాగర్ జలాశయాలలో కలిసిపోయాయి. దీంతో జలాశయాలు నిండుకుండల్లా మారాయి. సామర్థ్యానికి మించి నీరు చేరడంతో జల మండలి అధికారులు గేట్లు పైకెత్తి ఈసీ,మూసీ నదుల్లోకి వరద నీటిని వదిలి పెట్టారు. దీంతో మూసీ నది లంగర్‌హౌస్, కార్వాన్, జియాగూడ, పురాణాపూల్ ప్రాంతాలలో ఉధృతంగా పారుతోంది. నగర ప్రజలు మూసీలో ప్రవహిస్తున్న స్వచ్ఛమైన జల సవ్వడిని చూస్తూ మురిసిపోయారు.

**గండిపేట్ :** గండిపేట్ జలాశయం పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 1790.అడుగులు కాగా ఇప్పుడు ఈ జలాశయంలో ఫుల్ ట్యాంక్ లెవల్ నీరు వచ్చి చేరింది. దీంతో అధికారులు గురువారం 6.గేట్లను 4.ఫీట్ల మీర ఎత్తి మూసీలోకి వరద నీటిని వదిలిపెట్టారు. ఈ జలాశయంలోకి 2.వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా 2,748.క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలి పెడుతున్నామని డీజీఎం నరహరి తెలిపారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశామని పేర్కొన్నారు.

**హిమాయత్ సాగర్ :** హిమాయత్ సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 1763.50అడుగులు కాగా ఇప్పుడు ఈ జలాశయం కూడా పూర్తిగా నిండిపోయింది. దీంతో గురువారం 3.గేట్లను 2.అడుగుల మేర, మరో 2.గేట్లను ఒక అడుగు మేర ఎత్తి ఈసీ నదిలోకి వరద నీటిని వదిలి పెట్టామని డీజీఎం రేణుక తెలిపారు. ఈ జలాశయంలోకి 2,500క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండడంతో 2,812.క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలిపెట్టినట్లు వివరించారు. వరద ఉధృతి పెరిగితే మరికొన్ని గేట్లు కూడా తెరిచే అవకాశం ఉందని వివరించారు.



కొంపల్లిలో జలమయమైన కాలనీ రహదారి



సెల్లార్‌లో నీటిని తోడుతున్న ట్రాక్టర్ మోటార్

## పంజాబీ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా కర్వాచౌత్ వేడుకలు

హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవర్త : పంజాబీ సేవా సమితి ,హైదరాబాద్ ,మోక్ష్‌లో కర్వాచౌత్ ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామునుంచే మహిళలు ఉపవాస దీక్షలు పాటిస్తూ పార్వతీ దేవి మాతా ప్రార్థనలో మునిగిపోయారు. భజనలను నృత్యం, ఆటపాటలతో నిర్వహించిన ఈవేడుకలకు వారితోపాటు పురుషులు కూడా పాల్గొన్నారు. ఆకర్షనీయంగా ఎంతో ఉత్సాహాభరితంగా జరిగిన ఈ వేడుకల్లో పంజాబీ కమ్యూనిటీకి చెందిన నీరు మోహన్, రచనా అరోరా, అదితి అరోరా తదితరులు పాల్గొన్నారు.





ఎన్టీఆర్ స్టేడియంలో టిటిడి తలపెట్టిన శ్రీ వేంకటేశ్వర వైభవోత్సవాల్లో భాగంగా గురువారం తిరుప్పావడ సేవ, స్వామివారి నేత్ర దర్శనంతో తన్మయంతో పరవశిస్తున్న భక్తులు

## భవనంపై నుంచి కింద పడి కార్మికుడి మృతి

**ఉప్పల్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** రామంతాపూర్‌లో నిర్మాణంలో ఉన్న భవనంపై కింద పడి ఒక కార్మికుడు మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం..రామంతాపూర్ శ్రీనగర్‌కాలనీలో అనుమతికి విరుద్దంగా నిర్మిస్తున్న ఐదంతస్థుల భవనం వద్ద గురువారం సాయంత్రం మేస్త్రీ ఇస్రాయిల్ 46 పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోయా డు. వలిచెర్ల గ్రామం, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లాకు చెందిన ఇస్రాయిల్ బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి మేస్త్రీ పనిచేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఇటుకలు, ఇసుక లిఫ్టింగ్ మిషన్ ద్వారా నాలుగో అంతస్థుకు చేరవేస్తుండగా భవనం పై నుంచి ప్రమాదవశాత్తు కింద పడినట్లు పోలీసులు తెలిపారు. వెంటనే అతనిని సమీపంలోని మాట్రిక్స్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. శ్రీరామకాలనీకి చెందిన సత్యనారాయణరాజు అనే వ్యక్తి ఇంటిని నిర్మిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని పలువురు కార్మికులు డిమాండ్ చేశారు. మృతదేహాన్ని ఉప్పల్ పోలీసులు పోస్టుమార్టంకు తరలించారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


ఇస్రాయిల్ మృతదేహం

## మరిచిపోయిన ల్యాప్‌టాప్ అప్పగించిన ఆటో డ్రైవర్

**ఉప్పల్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** ఆటోలో మరిచిపోయిన ల్యాప్‌టాప్‌ను ఒక ఆటో డ్రైవర్ నిజాయితీగా ఉప్పల్ పోలీసులకు అప్పగించారు. దీనిని ఉప్పల్ పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ రమేష్ గూగుల్ ఆధారంగా ఆ వ్యక్తి ఫోన్ నెంబర్ కనుక్కొని గురువారం బాధితుడికి ల్యాప్‌టాప్ అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. రామంతాపూర్‌కు చెందిన ఆటో డ్రైవర్ యాదగిరి తన ఆటోలో బుధవారం సాయంత్రం 4 గంటలకు ఒక వ్యక్తి తిరుమలగిరి నుంచి బేగంపేట రైల్వే స్టేషన్‌కు ఆటోలో ప్రయాణించాడు. ఆటోలో లెనోవా ల్యాప్‌టాప్ మరిచిపోవడంతో దీనిని అదే రోజు ఉప్పల్ పోలీసులకు అప్పగించారు. కానిస్టేబుల్ రమేష్ గుజరాత్‌లోని హోటల్ చిరునామా ఆధారంగా ఆ వ్యక్తి చిరునామా కనుక్కొని ల్యాప్‌టాప్‌ను అప్పగించారు. గతంలో హోటల్‌లో బాధితుడు ఉన్నాడని, గూగుల్ ఆధారంగా హోటల్ ఇంచార్జితో చిరునామా కనుక్కొని తిరిగి అప్పగించినట్లు ఎస్ఐ మైబెల్లి తెలిపారు. ఆటో డ్రైవర్ యాదగిరి, కానిస్టేబుల్ రమేష్‌లను అధికారులు అభినందించారు.


ల్యాప్‌టాప్‌ను అప్పగిస్తున్న కానిస్టేబుల్ రమేష్

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయం - ప్రభుత్వవిప్ గాంధీ

**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు ప్రతి ఒక్కరికి దరి చేరాయని మునుగోడు ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి విజయం తథ్యమని ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ ధీమా వ్యక్తం చేశారు. మునుగోడు టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ దాఖలు సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో మంత్రి కెటిఆర్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కార్పోరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా టిఆర్ఎస్ ప్రభుత్వం వైపు మొగ్గు చూపుతున్నారని ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి రాజేశ్వరరెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ రంగారావు, వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి, తెరాస నాయకులు వెంకటేష్, గురుచరణ్‌దుబే, బల్లా నరేందర్ తదితరులు పాల్గొన్నారు.


పిపిఈ కిట్‌లను పంపిణీ చేస్తున్న ప్రభుత్వవిప్ గాంధీ

## నాలా పరీవాహక ప్రాంతాల పరిశీలన

**చిక్కడపల్లి, అక్టోబరు 13, ప్రభాతవార్త :** అశోక్‌నగర్‌నాలా పరీవాహక ప్రాంతాలను గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ గురువారం నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. నాలా పరీవాహక ప్రాంతాలైన అరుంధతినగర్, సబర్మతినగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్, అసిస్టెంట్ ఇంజనీర్ అరుణలతో కలిసి సమస్యలను తెలుసుకున్నారు. వర్షాలతో నాలా ప్రవాహం పెరిగి వరదనీరు ఇళ్ళలోకి చేరుతున్న దృశ్యాలను, వరద ప్రవాహం వల్ల నాలాకు ఆనుకుని ఉన్న ఇళ్లలో గోడలు, పగుళ్ళు ఏర్పడి ప్రమాదకరమైన పరిస్థితులను వివరించారు. రిటర్నింగ్ వాల్ నిర్మాణం జరగలేదో, అక్కడే వెంటనే నిర్మాణాన్ని ప్రారంభించాలని సూచించారు. వరద ప్రవాహాన్ని కట్టడి చేసేందుకు అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని ఆదేశించారు. బిజెపి నగర నాయకుడు ఎ.వినయ్‌కుమార్, బిజెపి ఓబీసీ మోర్చ కన్వీనర్ ఎం.ఉమేశ్, సాయికుమార్, ఆనంద్‌రావు, జ్ఞానేశ్వర్, స్థానిక బస్తీ నేతలు సాయిలు, ఎల్లయ్య, భాగ్యమ్మ, ఉమా,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.


నాలాను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్

# ఏయూలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ ప్రదర్శన

### - సాంస్కృతిక కార్యక్రమాలు - బహుమతుల పంపిణీ

**ఘట్‌కేసర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో గురువారం జిల్లా స్థాయి యువ ఉత్సవ్ 2022 ఘనంగా నిర్వహించారు. కేంద్ర యువజన వ్యవహారాల మంత్రిత్వశాఖ మంత్రి అనురాగ్‌సింగ్‌ఠాగూర్ ఆదేశాల మేరకు నెహ్రూయువ కేంద్రసంస్థ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో అనురాగ్ యూనివర్సిటీ సహకారంతో ఉత్సవం జరిపారు. నెహ్రూయువకేంద్ర సంఘటన్ రాష్ట్ర డైరెక్టర్ ఎఆర్.విజయరావు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేయగా ఏయూ ఉపకులపతి ఎస్.రామచంద్రంతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి యువ ఉత్సవ్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా విజయరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న 623 యువ కేంద్రాల్లో జిల్లా స్థాయి యువ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అనంతరం రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి యువ ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మిషన్ 2047 లక్ష్యంగా యువత నైపుణ్యతను సాధించి దేశాభివృద్దిలో భాగస్వాములు కావాలని, జిల్లా స్థాయి ఉత్సవ్‌లో విజేతలకు రాష్ట్ర స్థాయి, అక్కడి నుంచి జాతీయస్థాయిలో పోటీలు ఉంటాయన్నారు. వివిధ కళాశాలలకు చెందిన 300 మంది విద్యార్థులు పాల్గొని వివిధ అంశాలలో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉత్సవ్‌లో నిర్దేశించిన ఆరు అంశాలలో యువత ప్రావీణ్యతను ప్రదర్శించి నగదు బహుమతులు పొందాలని ఆమె సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, యువజన సమ్మేళనం నిర్వహించి ఎంపికైన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులను అందజేశారు. జిల్లా క్రీడా, యువజన శాఖ అధికారి మాట్లాడుతూ యువత తమ ఆధార్ నంబర్‌కు ఓటర్‌ఐడి కార్డును అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. జ్యూరీ సభ్యులుగా చంచల్‌గూడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటరమణ, వివిధ కళాశాలల అధ్యాపకులు వ్యవహరించారు. ఈకార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ సమీన్‌పాతిమా, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ చెన్నకేశ్ మల్లేశ, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ అధికారులు పాల్గొన్నారు.


ఎస్ఆర్‌నగర్‌లో జరుగుతున్న వైభోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ హైకోర్టు చీఫ్ జస్టిస్ నాగార్జునరెడ్డి

## అర్ధరాత్రి వ్యాపారాలు చేసే వారికి జైలు, జరిమానా

**బేగంపేట, అక్టోబరు 13, ప్రభాతవార్త :** అర్ధ రాత్రి దాటిన తరువాత కూడా వ్యాపారాలు నిర్వహిస్తున్న నలుగురికి సికింద్రాబాద్ 16వ స్పెషల్ ఎంఎం కోర్టు నలుగురికి ఒక్కొక్కరికి 10రోజుల జైలు, రూ.750లు జరిమానా విధించారు. రాంగోపాల్ పేట ఇన్‌స్పెక్టర్ లింగేశ్వర్, అడ్మిన్ ఎస్సై రాజులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నాంపల్లికి చెందిన ముదస్సీర్(24), పీజీ రోడ్డులో గుల్జార్ పాన్‌షాప్ నిర్వహిస్తున్నాడు. కళాసీగూడాకు చెందిన ధీరజ్(29), పీజీ రోడ్డుకు చెందిన కైలాష్(27)నాగేష్‌లు పీజీ రోడ్డులో టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్నారు. నల్లగుట్టకు చెందిన రాజేష్(27) ఎంజీ రోడ్డులో టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. వీరిని పలు మార్లు రాంగోపాల్‌పేట పోలీసులు అర్ధరాత్రి సమయంలో వ్యాపారాలు చేయవద్దంటూ హెచ్చరించినా వారు వినకుండా వ్యాపారాలు నిర్వహిస్తుండటంతో పోలీసులు వారిపై కేసులు నమోదు చేసి, కోర్టులో హాజరు పరిచారు. దీంతో న్యాయస్థానం వారికి 10 రోజుల జైలుతో పాటు రూ.750లు జరిమానా విధించారు. నల్లగుట్టకు చెందిన ఎండీ ఇబ్రహీం (45)మినిస్టర్ రోడ్డులో అర్ధ రాత్రి దాటిన తరువాత కూడా హోటల్ వ్యాపారం చేస్తుండటంతో పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి 16వ స్పెషల్ ఎంఎం కోర్టులో హాజరు పరిచారు. అతనికి న్యాయస్థానం రెండు రోజుల జైలు, రూ.750లు జరిమానా విధించినట్లు రాంగోపాల్‌పేట పోలీ సులు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ లింగేశ్వర్, ఎస్సై రాజులు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్దంగా అర్ధరాత్రి సమ యంలో వ్యాపారాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. రాంగోపాల్‌పేట పోలీసుల ఆధ్వర్యంలో నిత్యం తనిఖీలు కొనసాగిస్తామని తెలిపారు.

## అద్భుతంగా సాగిన 'జిందగీ కా సఫర్'


ప్రసంగిస్తున్న త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి

**చిక్కడపల్లి, అక్టోబరు 13, ప్రభాతవార్త :** సుబ్బు మ్యూజిక్ అకాడమి అధినేత, ప్రముఖ గాయకుడు శ్రీధరం రామసుబ్రహ్మణ్యం, నిర్వాహకురాలు లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో గురువారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో 'జిందగీ కా సఫర్' పేరుతో ప్రఖ్యాత గాయకుడు కిషోర్‌కుమార్ స్మృత్యర్థం జరిగింది. ముఖ్యఅతిథిగా గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి హాజరై అద్భుతంగా గానం చేసిన గాయనీ గాయకులను సత్కరించి అభినందించారు. గాయనీ గాయకులు టి.జగదీశ్, జి.దుర్గాప్రసాద్, ఎంఎస్ఎన్.రావు, వెంకటేశ్వరరావు, సత్యదీప్తి, శ్యామల, జ్యోతిక, సి.రాజేంద్రనాథ్, శేఖర్, ప్రవీణ్, అరుణ్‌కుమార్, అనూష, స్వప్న, లక్ష్మీభారతి, సీనియర్ సింగర్ మెలోడి సుధ, మూన్ మ్యూజికల్స్ ఫౌండర్ జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్‌గా వేమనరెడ్డి బాధ్యతల స్వీకరణ

**ఘట్‌కేసర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** ఘట్‌కేసర్ పురపాలక సంఘం కమీషనర్‌గా పశ్య వేమనరెడ్డి బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ కార్యాలయంలో ఆయన నూతన కమీషనర్‌గా బాధ్యతలు సీ్వకరించి సిబ్బందితో సమావేశం అయ్యారు. ఇంతకుముందు నల్లగొండ జిల్లా హాలియా మున్సిపాలిటీలో కమీషనర్‌గా పనిచేసి గత మూడు నెలలుగా మున్సిపల్ పరిపాలనాశాఖ (సీడీఎంఎ) కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆయన ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్‌గా బదిలీపై వచ్చారు. ఇక్కడ మూడు సంవత్సరాల పాటు కమీషనర్‌గా విధులు నిర్వహించిన వసంత రంగారెడ్డి జిల్లా జల్‌పల్లి మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ నూతన కమీషనర్ వేమనరెడ్డికి సా్వగతం పలికి బదిలీపై వెళ్లిన వసంతకు వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా నూతన కమీషనర్ వేమనరెడ్డి మాట్లాడుతూ ఘట్‌కేసర్ మున్సిపల్ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. ఈమేరకు ఆయన మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి వచ్చారు.


ఉప్పల్ భగాయత్‌లో మొక్కలు నాటుతున్న మాజీ స్పీకర్, ఎమ్మెల్సీఎస్.మధుసూధనచారి, జూలూరు గౌరీశంకర్ తదితరులు

## వృత్తిదారుల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు

### - జూలూరు గౌరీశంకర్

**ఉప్పల్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** వృత్తిదారుల నైపుణ్యాలకు సాంకేతిక జ్ఞానం జోడించి విప్లవాత్మకమైన మార్పులు తెచ్చేందుకు సిఎం కెసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ తర్వాత తొలి స్పీకర్‌గా మధుసూధనాచారిని నియమించమే కాకుండా బడుగు, బలహీన వర్గాలకు అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. ఈ మేరకు గురువారం ఉప్పల్ భగాయత్‌లోని విశ్వకర్మ ఆత్మ గౌరవ భవనం ప్రాంగణ స్థలంలో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి 67వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గౌరీశంకర్ మాట్లాడుతూ బిసిల ఆత్మగౌరవ భవనాలు నిర్మించి ఈ వర్గాల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చేందుకు సిఎం కృషి చేస్తున్నారన్నారు. ఆత్మగౌరవ భవనాలు బిసిల భవిష్యత్ మార్పులకు ఆలోచన కేంద్రాలుగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం కేటాయించిన విశ్వకర్మ ఆత్మగౌరవ భవన ప్రాంగణంలో మధుసూధనాచారి జన్మదిన వేడుకలు జరగడం సంతోషకరమన్నారు. దేశంలోని విశ్వకర్మీలందరికి ఏకం చేసే బాధ్యత తీసుకోవాలని సూచించారు. మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి మాట్లాడుతూ విశ్వకర్మీలంతా ఐక్యమత్యంగా నిలిచి జాతి అభివృద్ధి కోసం కృషి చేయాలని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొ.కొత్తపల్లి జయశంకర్‌తో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో జ్ఞాపకాలను గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు ఉపేంద్ర మాట్లాడుతూ కొత్త రాష్ట్రంలో విశ్వకర్మీలకు సిఎం కెసిఆర్ సముచిత స్థానం కల్పించారని తెలిపారు. విశ్వకర్మ భవన ప్రాంగణంలో ఉసిరి మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ భవన ట్రస్ట్ చైర్మన్ లాల్‌కోట వెంకటచారి, కార్యదర్శి బొడ్డుపల్లి సుందర్, విశ్వకర్మ పెడరేషన్ ఎం.డి.నామోజు బాలాచారి, విశ్వ బ్రహ్మణ సంఘం మాతృ సంస్థ అధ్యక్షులు మధన్‌మోహన్, స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు రాఘవాచారి, బిసి సంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేష్, మహిళా నాయకురాలు లక్ష్మిరామాచారి తదితరులు పాల్గొన్నారు.

## 'ఆచార్య అనుమాండ్ల భూమయ్య ఉత్తమ అధ్యాపక పురస్కార ప్రదానం

**చిక్కడపల్లి, అక్టోబరు 13, ప్రభాతవార్త :** కిన్నెర ఆర్ట్ థియేటర్స్, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో 'ఆచార్య అనుమాండ్ల భూమయ్య ఉత్తమ అధ్యాపక పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం గురువారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగింది. ఈ పురస్కారాన్ని డాక్టర్ ఏల్చూరి మురళీధరరావుకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సాహితీవేత్త విహారి(జెఎస్.మూర్తి) అందించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య అనుమాండ్ల భూమయ్య రచించిన 'కైవల్య' కావ్యాన్ని కూడా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్ద నమూర్తి, డాక్టర్ శ్రీరంగాచార్య, గిరిజా మనోహర్‌బాబు, డాక్టర్ వజ్జల రంగా చార్య, నిర్వాహక సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్ పాల్గొన్నారు.



అనుమాండ్ల భూమయ్య ఉత్తమ అధ్యాపక పురస్కార ప్రదానం చేసిన దృశ్యం

## కంటోన్మెంట్ బోర్డు ఆదాయం పెంచుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేసుకోవాలి

**కంటోన్మెంట్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నిర్వహిస్తున్న టోల్ టాక్స్ ఈ నెల 31కి ముగుస్తుంది. వాటిపై ప్రతి యేటా వచ్చే 10 కోట్ల రూపాయలు గండిపడుతుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. గురువారం బోయిన్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టోల్‌టాక్స్ రద్దు చేయడం వల్ల కంటోన్మెంట్ బోర్డుకు 10 కోట్లు ఆదాయం కోల్పోవడంతో పాటు చెక్‌పోస్టులో పనిచేస్తున్న వందలాది మంది ఉద్యోగులు ఉపాధి కోల్పోయి వీధిన పడే పరిస్థితి నెలకొందన్నారు. టోల్‌టాక్స్‌పై కంటోన్మెంట్‌లో కోల్పోయిన రూ.10 కోట్ల ఆదాయం తిరిగివచ్చుకునేందుకు బోర్డు ప్రత్యామ్నాయ చర్యలపై అన్వేశించాలన్నారు.


మునుగోడు ప్రచారానికి వెళ్లిన మర్రి రాజశేఖర్‌రెడ్డి, జక్కుల మహేశ్వర్‌రెడ్డి తదితరులు

## మునుగోడు ఎన్నికల ప్రచారానికి వెళ్లిన మర్రి రాజశేఖర్‌రెడ్డి

**కంటోన్మెంట్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** మునుగోడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి కంటోన్మెంట్ బోయిన్‌పల్లిలో నివాసం ఉంటున్న మల్కాజిగిరి పార్లమెంట్ టిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డిలతో పాటు వారి అనుచరులు గురువారం మునుగోడుకు తరలివెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**శామీర్‌పేట, అక్టోబరు 13, ప్రభాతవార్త :** శామీర్‌పేట గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందారు. బుధవారం రాత్రి 11గంటల సమయంలో వర్షంకురుస్తున్న రోడ్డు ప్రమాదం జరిగింది. శామీర్‌పేట పోలీసుల, స్థానికుల కథనం ప్రకారం జగ్గంగూడ-సంప్‌బోల్ గ్రామానికి చెందిన కోడూరి భూపేందర్(30) బైక్‌పై వస్తూ వర్షం కురుస్తున్న సమయంలో శ్రీఎల్లమ్మ ఆలయ సమీపంకు చేరుకున్నాక బ్రిడ్జిచేరువలో లారీని ఢీకొని కింద పడి మృతి చెందినట్లు, హెల్మెట్ ఉన్నప్పటికీ దాని బెల్ట్ సరిగ్గా పెట్టకపోవటంతో తలకు తీవ్రగాయం అయి అక్కడే మృతిచెందినట్లు తెలిపారు. అయితే ప్రతి రోజు జగ్గంగూడ,సంపన్‌బోల్ నుంచి బైక్‌పై తూంకుంటలో ఉన్న మొబైల్‌షాప్‌కు వెళ్లి రావటం జరుగుతుంది. బుధవారం రాత్రి వర్షం కురుస్తున్న సమయంలో లారీని వెనక నుంచి ఢీకొనటంతో కిందపడి మృతిచెందినట్లు, హెల్మెట్ బెల్ట్ పెట్టుకోకపోవటం వల్లనే ప్రమాదం జరిగి మృతిచెందినట్లు పేర్కొన్నారు.

## గుంతలరోడ్డుకు మరమ్మత్తులు

**ఘట్‌కేసర్ :** వర్షాలకు గుంతలమయంగా మారిన రోడ్డుకు సిసితో మరమ్మత్తులు చేయించారు. నారపల్లి-కొర్రెముల రోడ్డుపై పలు చోట్ల గుంతలు ఏర్పడి వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతల్లో ప్రజాప్రతినిధులు మట్టిపోసినప్పటికి తిరిగి వర్షాలు పడగా నే గుంతలు ఏర్పడుతుండటంతో శాశ్వత పరి ష్కారం కోసం సిమెంట్ కాంక్రీట్ వేయించారు. చౌదరిగూడ గ్రామపంచాయతీ పాలకవర్గం సహ కారంతో పంచాయతీ నిధుల నుంచి రూ.1.50 లక్షలు కేటాయించి గుంతులు పడిన చోట్ల సిసి రోడ్డుగా చేయించారు. సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్, ఎంపిటిసి సభ్యులు పులకంటి భాస్కర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కుర్ర మహేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

## భారీ వర్షంతో బేగంపేట బస్తీలు అతలాకుతలం

**స్వామి రామానందతీర్థలో రెండున్నర అడుగుల మేర చేరిన నీరు**

**బ్రాహ్మణవాడీ, అల్లంతోట బాయి, ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌ను ముంచెత్తిన వాన**

**బేగంపేటలో 7సెం.మీ వర్షపాతం నమోదు**


స్వామి రామానందతీర్థలో వర్షపు నీరు చేరిన దృశ్యం

**బేగంపేట, అక్టోబరు 13, ప్రభాతవార్త :** వరుణుని ప్రతాపంతో బేగంపేట బస్తీలు విల విలలాడాయి.బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి బేగంపేట లోని పలు బస్తీలలోకి భారీగా వర్షపు నీరు చేరి నిల్చిపోయింది.ఒక వైపు కూకట్‌పల్లి నాలా లో నీటి ఉధృతి పెరగడం,మరోవైపు భారీ వర్షంతో పలు బస్తీలలోకి భారీగా నీరు చేరింది.దీంతో బస్తీ వాసులు రాత్రంతా నీటిలోనే గడపాల్సి వచ్చింది.గురువారం ఉదయానికి కొన్ని బస్తీలలోకి చేరిన నీరు వెళ్లిపోగా మరికొన్ని బస్తీలలో రెండున్నర అడుగుల మేర నీరు నిల్చి ఉంది.బేగంపేట లోని పలు బస్తీలను ఆనుకుని కూకట్‌పల్లి నాలా ప్రవహిస్తుంటుంది.నాలాను అనుకుని వడ్డెరబస్తీ, బ్రాహ్మణవాడీ, అల్లంతోటబాయి, చికోటిగార్డెన్, ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్, ప్రకాష్‌నగర్ బస్తీలు ఉంటాయి. కూకట్‌పల్లి, బాలానగర్, ఫతేనగర్ ప్రాంతాల్లో చిన్న పాటి వర్షం కురిసినా నాలాలో నీటి ఉధృతి పెరుగుతుంది. నాలాను ఆనుకుని ఉన్న బస్తీల్లోని డ్రైనేజి లైన్లు నాలాకు అనుసంధానం చేయడం, నాలా బస్తీ కంటే ఎక్కువ ఎత్తులో ఉండటంతో నాలాలో నీటి ఉధృతి పెరిగిన సమయంలో బస్తీలలోకి భారీగా నాలా నీరు చేరుతుంది. ఇదే సమయంలో వర్షం కురిసిందంటే బస్తీల్లో భారీగా నీరు నిల్చిపోతుంది. దీంతో బస్తీలు నీటిలో నానుతున్నాయి. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కూకట్‌పల్లి నాలాలో నీటి ఉధృతి పెరగడంతో పాటు వర్షం నీరు పెద్ద ఎత్తున నిల్చిపోయింది. భారీ వర్షానికి బ్రాహ్మణవాడీ లైన్ నెంబరు 9లోని స్వామి రామానందతీర్థ లో సుమారు రెండున్నర అడుగుల మేర నీరు నిల్చిపోయింది.దివంగత ప్రధాని పీ.వీ.నర్సింహారావు తన గురువు స్వామి రామానందతీర్థ పేరుతో ఏర్పాటు చేసిన ఈ భవనంలో పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన పాఠశాలలోకి నీరు చేరి ఓది.పీ.వీ.లైబ్రరీలోకి కూడా భారీగా నీరు నిల్చిపోయింది. ఈ భవనానికి ఆనుకుని కూకట్‌పల్లి నాలా ప్రవహిస్తుండటం తో నాలాలో నీటి ఉధృతి పెరిగిన సమయంలో భారీగా నీరు చేరుతుంది. గతంలో వర్షాలు కురిసిన సమయంలో కూడా స్వామి రామానందతీర్థ భవనంలోని లైబ్రరీ నీరు నిల్చి ఎంతో విలువైన పుస్తకాలు నీటిలో తడిసిపోయాయి. పీ.వీ.జ్ఞాపకాలు, ఆయన వాడిన కారు సైతం దెబ్బతిన్నాయి.భారీ వర్షానికి బ్రాహ్మణవాడీలోని రోడ్డు కోతకు గురైంది.భారీగా గుంతలు ఏర్పడ్డాయి.అలాగే అల్లంతోట బాయిలోని దేవనార్ అంధుల పాఠశాలతో పాటు పలు వీధులలోకి భారీగా వరద,నాలాల నీరు నిల్చి ఉంది.వడ్డెర బస్తీ,ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లలో కూడా కొంత మేర నీరు నిల్చి ఉండటంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు.బుధవారం రాత్రి కురిసిన వర్షం బేగంపేట వాతావరణ కేంద్రంలో 68.6మి.మీలు అనగా 7సెం.మీల వర్షపాతంగా నమోదైంది.

**నాలా నీటి నుంచి రక్షణ చర్యలు చేపట్టాలి....బస్తీ వాసులు డిమాండ్ :** బేగంపేట పరిధిలోని పలు బస్తీలను ఆనుకుని ప్రవహిస్తున్న కూకట్‌పల్లి నాలా నీటి నుంచి వడ్డెర బస్తీ, బ్రాహ్మణవాడీ, మాతాజీనగర్, చికోటిగార్డెన్, ప్రకాష్‌నగర్, ఎక్స్‌టెన్షన్ లను నాలా నీటి నుంచి రక్షణ చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని పై బస్తీల ప్రజలు కోరుతున్నారు.ప్రతి ఏటా వర్షాకాలంతో పాటు అకాల వర్షాలు కురిసిన సమయంలో తాము నీటిలో చిక్కుకుని తాగేందుకు సరైన నీరు కూడా దొరక్క ఇబ్బందులు పడుతున్నామని, వర్షం వెలిసిన తరువాత మరో రెండు మూడు రోజులు తీవ్ర దుర్గంధం వెదజల్లే బురదతో తాము ప్రతి ఏటా ఇబ్బందులకు గురవుతుంటామని, ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు కూకట్‌పల్లి నాలా నీటి నుంచి రక్షణ కల్పించాలని పై బస్తీల ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
టెండర్ ప్రకటన

GHMC

క్ర.సం.1. నిట్ సం: 26/SE (M)/CRZ/GHMC/2022-23, తేది: 13.10.2022. పనిపేరు: 2సం. సివిల్ పనులు. అంచనా మొత్తం (రూ.లక్షలలో) 1200.00. మొత్తం : రెండు పనులు. 1200.00. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది, చివరి తేది, సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 15.10.2022 సా.5.00గం. బిడ్స్ స్వీకరణకు చివరి తేది, సమయం: 31.10.2022 మ.3.15గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నం: శ్రీ టి. నర్సింగ్‌రావు, సూపరింటెండింగ్ ఇంజనీర్, చార్మినార్ జోన్, GHMC, ఫ్లూల్‌బాగ్, బాబానగర్, ఫోన్: 9704405314. తదుపరి వివరాలు https://tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (M) చార్మినార్ జోన్, GHMC.
DIPR.No.7774-PP/CL/Advt/1/2022-23 తేది: 13.10.2022

**IN THE COURT OF THE CHIEF JUDGE:: :CITY CIVIL COURTS: AT: HYDERABAD.**
**E.A. NO. 37 OF 2022 & E.A.NO. 38 OF 2022**
**IN**
**E.P.NO. 889 OF 2019**
**IN**
**O.S.NO. 152 OF 2010.**

**BETWEEN:-**
Sri. Gurram Srinivas Reddy. **..Auction Purchaser.**
**AND**
B.Venkateshwar Reddy. **...Decree Holder.**
**AND**
G.Venkatesh & Others **...Judgement Debtor.**

To
R2/JDr.No.1. G.Venkatesh, S/o. Satyanarayana, Aged 43 Years, Occ: Business.
R3/JDr.No.2. G.Jagadish, S/o. Satyanarayana, Aged 38 years, Occ: Pvt. Employee.
R4/JDr.No.3. G.Pavan Kumar, S/o. Satyanarayana, Aged 31 Years, Occ: Pvt. Employee.
All are R/o. H.No.6-2-652 to 654 Chintal Basti, Khairatabad, Hyderabad.

Please take notice that the Petitioner/Auction Purchaser filed Two applications E.A. NO. 37 OF 2022 & E.A.NO. 38 OF 2022 for Break open Petition and Police Protection petition in the main E.P.No. 889 of 2019 against Respondents/ DHR, JDr's. The said E.A's are posted on 01-11-2022 for appearance and counter of the JDr's. Therefore, you should be present in person or through Advocate on the aforesaid date at 10-30 A.M. at Hon'ble Chief Judge, City Civil Courts, at: Hyderabad. Otherwise, you will be set exparte on the said day and the E.A's will be decided on merits.

By Order of the Court.
**V.ARAVINDA RAO, ADVOCATE**
H.NO. 3-11-385, SHIVAGANGA COLONY, L.B.NAGAR, HYDERABAD - 74.
**PHONE: 7396517776.**

**IN THE COURT OF THE HON'BLE XXV ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD**
**O.S. 403 OF 2022**

**Between :**
1. Anand V Pandit and another **...Plaintiffs**
**AND**
1. Hemanth Pandit and others **...Defendants**

The members of the general public are hereby put to notice that the Plaintiffs Mr.Anand V Pandit and Mrs. Arundhati Kale have filed a suit O.S.No. 403 of 2022 on the file of Hon'ble XXV Addl. Chief Judge, City Civil Court, Hyderabad seeking declaration as legal heirs/legatees of the properties in view of Will executed by Late Smt. Usha S.Pandit dt. 1.11.2013. If any member of the general public has any objection to the grant of such declaration, they are required to appear in person or through a duly appointed Advocate before the Hon'ble the XXV Addl. Chief Judge, City Civil Court, Hyderabad on 03.11.2022 at 10.30 A.M. and place their objections if any. In absence thereof, the court shall proceed to decide the matter based on the material available on record.

**//ISSUED UNDER ORDER OF THE COURT//**
**Sd/- SUNIL GANU**
Advocate
**M/s Ganu & Co., Advocates**
201-202, 3-5-874/A, Vipanchi Estates, Hyderguda, Hyderabad-500 029

## రామంతాపూర్‌లో యధేశ్చగా రోడ్లపై అక్రమ పార్కింగ్..! రోడ్డు ఆక్రమించి పాన్‌షాపులు : పట్టని అధికారులు

**రామంతాపూర్, అక్టోబరు 13 ప్రభాతవార్త :** రామంతాపూర్ ప్రధాన రహదారిలో పలు చోట్ల వాణిజ్య సముదాయాలు, మద్యం దుకాణాల వద్ద రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు. ప్రధాన రహదారిలోని పలు మద్యం దుకాణాలతోపాటు, వాణిజ్య భవనాల వద్ద అనుమతి లేకుండా రోడ్లపైనే పార్కింగ్ చేస్తూ వాహనదారులు, పాదచారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. దీనిపై పలుమార్లు ఫిర్యాదులు వస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని రామంతాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో మద్యం దుకాణాల ఏర్పాటు చేశారు. వీటిని సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో మద్యం ప్రియులు తమ వాహనాలను రోడ్డుపైనే పార్కింగ్ చేసి వెళుతున్నారు. ఒక్కో మద్యం దుకాణం వద్ద వాహనాల పార్కింగ్‌తోపాటు, రోడ్డుపైనే పాన్‌షాపులు ఏర్పాటు చేస్తున్నారు. రద్దీ సమయాల్లో రామంతాపూర్ రహదారిలో ప్రయాణించాలంటేనే ప్రజలు హడలిపోతున్నారు. ట్రాఫిక్ పోలీసులు పలుమార్లు వాహనదారులను హెచ్చరించి చలాన్లు వేసినా తిరిగి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంటుంది. రామంతాపూర్ చెరువు కట్ట వద్ద, డీమార్ట్, లింగారెడ్డిగార్డెన్, శారధనగర్ తదితర ప్రాంతాల్లో మద్యం దుకాణాల వద్ద రోడ్డును సగం వరకు ఆక్రమించి వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. మద్యం దుకాణాల వద్ద అనుమతి లేకుండా రోడ్డు అక్రమించి కొందరు పాన్‌షాపులు ఏర్పాటు చేస్తున్నారు.


రామంతాపూర్ ప్రధాన రహదారిలోని ఒక మద్యం దుకాణం ముందు రోడ్డు ఆక్రమించి పార్కింగ్ చేసిన వాహనాలు దృశ్యం.

మున్సిపల్ అధికారులకు ప్రతి నెలా ముడుపులు ముట్టడంతో వీటి గురించి పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమ పార్కింగ్‌తోపాటు, పాన్‌షాపులు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## పురాతన పోలీస్‌క్వార్టర్స్ భవనాలు కూల్చివేత


పురాతన పోలీస్ క్వార్టర్స్‌ను కూల్చివేస్తున్న దృశ్యం

**ఉప్పల్, అక్టోబరు 13 ప్రభాతవార్త :** ఉప్పల్ పోలీస్‌స్టేషన్ వద్ద దశాబ్దాల క్రితం నిర్మించిన పురాతన క్వార్టర్స్ భవనాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కూల్చివేతలు చేపట్టారు. పోలీస్‌స్టేషన్ ముందు వాహనాల పార్కింగ్‌కు స్థలం లేకపోవడం, ఏళ్ల క్రితం నిర్మించిన పోలీస్ క్వార్టర్స్ శిథిలావస్థకు చేరి వృధాగా పడిఉండడంతో అధికారులు వాటిని కూల్చివేసేందుకు నిర్ణయించారు. సుమారు రెండెకరాల స్థలంలో విస్తరించి ఉన్న ఉప్పల్ పోలీస్‌స్టేషన్ సమీపంలో పోలీస్‌స్టేషన్ భవనంతోపాటు, పోలీస్ సిబ్బందిని నివాస గృహాలు కూడా ఉండేవి. అయితే దశాబ్దాల క్రితం నిర్మించిన నివాస గృహాలు ఫిల్లర్లు లేకుండా మట్టితోనే నిర్మించడంతో సగం కూలిపోగా, మిగిలిన భవనాల్లో ట్రాఫిక్ సిబ్బందితోపాటు, పోలీస్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఉంటున్నారు. పలుమార్లు భవనాలకు మరమ్మతులు చేసినా మరింత శిథిలావస్థకు చేరడంతో కొద్ది రోజుల క్రితం వీటిని కూల్చివేయాలని నిర్ణయించారు. దీంతో గత రెండు రోజులుగా పోలీస్‌స్టేషన్ ముందు ఉన్న పాత నివాస గృహాలు కూల్చివేతలు చేపట్టారు. మరో రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో కూల్చివేసి స్టేసన్ ముందు ఖాళీస్థలం ఏర్పాటు చేస్తామని, వాహనాల పార్కింగ్ కోసం ఉపయోగిస్తామని అధికారులు పేర్కొంటున్నారు. అయితే ఉప్పల్ పోలీస్‌స్టేషన్ భవనం సైతం శిథిలావస్థలోనే ఉంది. ఇక్కడ కొత్త పోలీస్‌స్టేషన్ నిర్మించేందుకు గతంలో మెట్రో రైలు, జెన్‌ప్యాక్ అధికారులు ముందుకు వచ్చినా ఉన్నతాధికారుల అనుమతులు రాకపోవడంతో నిర్మాణ పనులు జరుగలేదు. ఉన్న స్టేషన్ భవనంలోనే ఎసిపి, సిఐ, క్రైం సిఐ, ఇతర విభాగాల అధికారులు ఉంటున్నారు. ఉప్పల్ పోలీస్‌స్టేషన్ కోసం కూడా మరో భవనం నిర్మిస్తే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు వీలు ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

## హమాలీల సంక్షేమానికి కృషి : అనితానాయక్


హమాలీలు, చాట కార్మికులకు లైసెన్సులను అందజేస్తున్న ఛైర్మన్ అనితానాయక్, వైస్ ఛైర్మన్ భూమేష్, ఎస్‌జిఎస్ దామోదర్ తదితరులు

**మలక్‌పేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** హమాలీలు, చాట కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని నగర వ్యవసాయ కమిటీ ఛైర్మన్ అనితానాయక్ పేర్కొన్నారు. మలక్‌పేట మార్కెట్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో హమాలీలకు ఛైర్మన్ అనితానాయక్, వైస్ ఛైర్మన్ భూమేష్, ఎస్‌జిఎస్ దామోదర్‌లు లైసెన్సులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మైల రవికాంత్, బట్కిరి విద్యానంద్, యాదగిరి, సల్మాన్‌ఖాన్, ఎజాస్, లలిత, అధికారులు రవికుమార్, రవీందర్‌రెడ్డి, అఖిల హైదరాబాద్ హమాలీ సంఘం ఛైర్మన్ చేగూరి వెంకటరమణ, సత్యలింగం, దానం శేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికాస్‌నగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్‌కు మరమ్మతులు : కార్పొరేటర్ నర్సింహ్మగుప్త


మరమ్మతులు చేస్తున్న కార్పొరేటర్ రంగ నరసింహ గుప్తా

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** డ్రైనేజీ మురుగునీరు పైప్ లైన్ కు ఎట్టకేలకు మరమ్మత్తులు పూర్తిస్థాయిలో చేపడుతున్నట్లు చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగనరసింహగుప్త తెలిపారు. గత నెల రోజులుగా డ్రైనేజీ పొంగుతుండడంతో స్థానికులు అనారోగ్యం పాలై ఆస్పత్రిలో చేరారు. చైతన్యపురి డివిజన్ వికాస్ నగర్ కాలనీ యూనియన్ బ్యాంక్ రోడ్డు పూర్తిగా డ్రైనేజీ లీకేజీ కారణంగా దుర్గంధంగా మారడంతో బ్యాంకు ఉద్యోగులతో పాటు స్థానిక కాలనీవాసులు అనారోగ్యానికి గురయ్యారు. సమస్యను పరిష్కరించాలని జలమండలి అధికారులకు ఎన్నిసార్లు విన్నపాలు చేసిన పట్టించుకోలేదు. కాలనీవాసులు, స్థానిక కార్పొరేటర్ అధికారులతో చర్చించి ఎట్టకేలకు గురువారం పెద్ద ఎత్తున డ్రైనేజీకి మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీ పైప్ లైన్ పూర్తిగా మార్చాలని పేర్కొన్నారు. పైప్‌లైన్ నిర్మాణం చేపడితేనే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షుడు వినోద్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్ పన్నాల


సమస్యలను తెలుసుకుంటున్న కార్పోరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

**నాచారం, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో ఉన్న సమస్యలను అంచెలంచెలుగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని మల్లాపూర్ కార్పోరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఓల్డ్ మల్లాపూర్‌లో కార్పోరేటర్ పన్నాల, జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. ప్రజలతో మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అదేవిదంగా స్థానికంగా కొనసాగుతున్న భూగర్భడ్రైనేజీ పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలని పన్నాల దేవేందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసీ ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ బిక్షపతి, జలమండలి అధికారులు సందీప్, సుజిత్, కుంటి కృష్ణ, పైళ్ల ప్రవీణ్, ఊర్మిల, బూసాని రఘు, రాపోలు శ్రీనివాస్, రఘు, శ్రీనివాస్, ప్రవీణ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## కుర్మల్‌గూడ వైకుంఠధామం పనులు పూర్తి చేయాలి: మేయర్ పారిజాత


వైకుంఠధామం పనులు పరిశీలిస్తున్న మేయర్ చిగిరింత పారిజాత

**సరూర్‌నగర్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 10 డివిజన్ కుర్మల్‌గూడలో నిరా ్మణంలో ఉన్న వైకుంఠ ధామం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అధికారులకు సూచించారు. గురువారం ఆమె కార్పొరేషన్ డిఇఇ జ్యోతి, ఎఇఇ రాంప్రసాద్‌రెడ్డితో కలిసి కుర్మల్‌గూడ స ్మశానవాటికను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె అక్కడ అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ స్మశానవాటికకు సంబంధించిన ప్రహరీ గోడ, దహన వాటిక ప్లాట్ ఫారం, అంత్యక్రియలకు వచ్చే వారు కూర్చోవడానికి వీలుగా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

## మీర్‌పేట్ 45వ డివిజన్‌లో మేయర్ దుర్గ, డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డి పర్యటన


డివిజన్ సమస్యలు పరిశీలిస్తున్న మీర్‌పేట్ మేయర్ దుర్గ, డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డి, కమీషనర్ నాగేశ్వర్‌రావు

**సరూర్‌నగర్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 45వ డివిజన్ సమస్యలు పరిష్కరించాలని స్థానిక కార్పొరేటర్ అక్కి మాధవి ఈశ్వర్‌గౌడ్ మేయర్, డిప్యూటీ మేయర్, కమీషనర్‌లను కోరారు. కారొ ్పరేటర్ వినతి మేరకు మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమీషనర్ చిట్టి నాగేశ్వర్‌రావులు డిఇఇ గోపినాథ్, ఎఇఇ శ్రీనివాస్, సిబ్బందితో కలిసి డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవి స్థానిక సమస్యలను వారికి వివరించారు. డివిజన్‌లో రెండు సంవత్సరాల క్రితం మంజూరు అయిన కమ్యూనిటీ హాల్ భవనం పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదనీ ఈ మేరకు వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చూడాలని ఆమె కోరారు. అదే విధంగా డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం వల్ల సమస్యలు ఉన్నందున కొత్త లైన్ వేయాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా పలు సమస్యలను ఆమె వారి దృష్టికి తెచ్చారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన మేయర్, డిప్యూటీ మేయర్, కమీషనర్‌లు కమ్యూనిటీ హాల్ పనులు ప్రారంభమయ్యేలా చూస్తామనీ అదే విధంగా మిగతా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు అండగా ఉంటాం : ఎపి టెరిటరీ జిఎం అభిలాష్‌కుమార్


అనాధ పిల్లలచే ఏబీస్ శాఖను ప్రారంభిస్తున్న అభిలాష్‌కుమార్ తదితరులు

**కుషాయిగూడ, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** అనాధ పిల్లలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని తెలంగాణ ఆంధ్రప్రదేశ్ టెరిటరీ మేనేజర్ అభిలాష్ కుమార్ ఎలమంచిలి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని డాక్టర్ ఏఎస్ రావునగర్ రాధికచౌరస్తాలో గల రాధికలో ఏబీస్ శాఖను అనాధ పిల్లలను ముఖ్యఅతిథిగా పిలిచి ప్రారంభించిన విశేషం చోటుచేసుకుంది. అనాధ పిల్లల చేత దీప ప్రజ్వలన ద్వారా ప్రారంభోత్సవ చేయడం అందరిని ఆకర్షించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధ పిల్లలకు లోటు లేకుండా ప్రతి ఒక్కరు తోచిన రీతిలో వారిని ఆదరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించిన అనాధలందరినీ గౌరవంగా సత్కరించి అన్న వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు రితేష్ గడే తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తాం : ఎంఐఎం నాయకుడు అబ్రార్


ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న అబ్రార్

**మలక్‌పేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** అజంపుర డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని డివిజన్ ఎంఐఎం నాయకుడు అబ్రార్ పేర్కొన్నారు. డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. నిత్యం డివిజన్‌లో పర్యటిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 16న సాయిబాబా దేవాలయం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** దిల్‌షుక్‌నగర్‌లోని శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ దేవాలయంలో ఈనెల 16వ తేదీ ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు దేవాలయం చైర్మన్ గుండా మల్లయ్య గుప్తా తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ విజ్ఞప్తి చేశారు.

## సమస్యలు వెంటనే పరిష్కరించండి: పవన్


జోనల్ కమిషనర్‌కు సమస్య వివరిస్తున్న కార్పొరేటర్ పవన్ కుమార్

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** కొత్తపేట డివిజన్‌లో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కొత్తపేట డివిజన్‌కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజను గురువారం కలిసి సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌ఆర్‌ఎల్ కాలనీ ప్రధాన రోడ్డు వర్షానికి మొత్తం కొట్టుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కమిషనర్ కు వివరించారు. డివిజన్ లోని వివిధ కాలనీలలో నూతన రోడ్లను నిర్మించాలని, రోడ్లపై ఉన్న గుంతలకు మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. ఎస్‌ఆర్‌ఎల్ కాలనీ అత్యవసర పనులకు రూ.2 లక్షలు వెంటనే మంజూరు చేశారని తెలిపారు.

## స్వచ్ఛ టాయిలెట్లు నిర్వహణ పట్టించుకోరా..?


రామంతాపూర్ చిన్న చెరువు వద్ద వృధాగా పడి ఉన్న స్వచ్ఛ టాయిలెట్స్ దృశ్యం

**రామంతాపూర్, అక్టోబరు 13 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛ టాయిలెట్ల నిర్వహణ అధ్వాన్నంగా తయారైంది. అధికారుల ప్రణాళిక లోపం, ప్రజాప్రతినిధుల పట్టింపులేనితనం కారణంగా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్వచ్ఛ టాయిలెట్లు అధ్వాన్నంగా తయారైయ్యాయి. ఇదే క్రమంలో రామంతాపూర్ చిన్న చెరువు వద్ద ఏర్పాటు చేసిన స్వచ్ఛ టాయిలెట్ల వద్ద ఎటువంటి సౌకర్యాలు లేకపోవడంతో ఈ ప్రాంతంలో దుర్గందం వెదజల్లుతొంది. దీనిపై మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. దీనిపై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని బిజెపి నేత నాసు సతీష్ కోరారు.

## తుర్కయంజాల్ మున్సిపాలిటీ చేనేత కార్మికుల సంఘం నూతన కమిటీ ఎన్నిక


చేనేత సంఘం నూతన అధ్యక్షుడు రాకేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**తుర్కయాంజాల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఆకురాతి రాకేష్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 18వ వార్డు కౌన్సిలర్ తెలంగాణ పిసిసి సభ్యులు కాకుమాను సునీల్ హాజరై మాట్లాడుతూ ఈ జిల్లా పరిధిలో గత పది సంవత్సరాలుగా చేనేత పరిశ్రమ అనుసరిస్తున్నది వేలాది పద్మశాలి సోదరులకు జీవనోపాధిగా ఉందని తెలిపారు. గత రెండున్నర సంవత్సరాలుగా కరోనా ప్రభావంతో నేత వృత్తి సంక్షోభంలో పడింది ప్రభుత్వాల నుండి ప్రత్యేక సహకారం అందలేదు. పైగా నూలు రంగులపై ఐదు శాతం జిఎస్టి వేసి మళ్లీ దాని 12 శాతం పెంచారు కానీ దశాబ్దాల నిరసనల మామూలుగా పెండింగులో పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం మిత్ర 40శాతం యరన్ సబ్సిడీ, త్రీపుటు స్కీం పునరుద్ధరణ చేనేత భీమా 5లక్షల రూపాయలు ప్రకటించింది. కానీ సమగ్రంగా అమలు చేయటం లేదు. సహ కార సంఘంలో కార్మికులను చేసే ఎన్నికలు జరిపించాలని. టెక్స్‌టైల్‌ను విడిగా నిర్వహించాలని చేనేత రంగానికి 1200వేల కోట్లు ఒప్ బడ్జెట్ కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో బి.పావుల్, ఆతోని, దావీద్, జాగ్రి, థామస్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారం : చేతన


: హబ్సిగూడలో డ్రైనేజీ సమస్య పరిశీలిస్తున్న కార్పొరేటర్ చేతన తదితరులు


**ఉప్పల్, అక్టోబరు 13 ప్రభాతవార్త :** హబ్సిగూడ డివిజన్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ కక్కిరేణి చేతన పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డినగర్, స్ట్రీట్ నెం.4లోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్య పరిశీలించి తక్షణమే సిబ్బందితో సమస్య పరిష్కరించారు. డివిజన్ పరిధిలోని డ్రైనేజీ సమస్య వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జలమండలి ఎఇ రవీందర్, సూపర్‌వైజర్ కిషన్, బిజెపి నాయకులు వెంకటేష్‌గుప్త, పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

## సమాజ సేవకులను గుర్తించి అవార్డులు ఇస్తున్నాం: శంకర్‌రెడ్డి


ఉత్తమ జాతీయ సంఘ సేవకురాలు రీతూజీని సన్మానిస్తున్న శంకర్‌రెడ్డి

**సరూర్‌నగర్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** సమాజ హితం కోసం పని చేస్తున్న వారిని భారత జాగృతి స్వచ్ఛంద సంస్థ గుర్తించి సుముచితంగా సత్కరిస్తుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర బిజెపి నాయకుడు కొలన్ శంకర్‌రెడ్డి అన్నారు. సంస్థ తరపున 2021-22 సంవత్సరానికిగాను ఎంపిక చేసిన స్వచ్ఛంద సేవకులకు శంకర్‌రెడ్డి అవార్డులు అందజేశారు. ఇందులో భాగంగా ఉత్తమ జాతీయ సంఘ సేవకురాలైన రీతూజీతో పాటు మరో తొమ్మిది మందిని ఆయన ఘనంగా సన్మానించి అవార్డులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంఘ సేవకులను గుర్తించి అవార్డులు అందజేస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం ఒరిస్సాకు చెందిన ప్రియదర్శిని గురుదాస్, ఉత్తరాఖండ్‌కు చెందిన పాఠక్, బెంగుళూరుకు చెందిన పృథ్వీ, ఢిల్లీకి చెందిన రీతూజీ, మహారాష్ట్రకు చెందిన నగవాణి తదితరులకు అవార్డులు అందజేశారు.

## తుర్కయాంజాల్ మైనార్టీ చైర్మన్‌గా గౌస్ పాషా


గౌస్ పాషాకు నియామక పత్రాన్ని అందజేస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు

**తుర్కయాంజాల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మల్ రెడ్డి రంగా రెడ్డి ఆదేశాలతో రంగారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎం.జీ.జహంగీర్ (రియాజ్) చేతుల మీదుగా మహమ్మద్ గౌస్ పాషాకు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొక్క వంశీధర్ రెడ్డి, మల్లెల మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైదాబాద్ డివిజన్‌లో మ్యాన్‌హోల్స్‌కు మరమ్మత్తులు: కార్పొరేటర్ అరుణ


మ్యాన్‌హోల్స్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ అరుణ

**సైదాబాద్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్‌లో ధ్వంసమైన మ్యాన్‌హోల్స్‌కు వెంటనే మరమ్మత్తుపనులు చేపట్టాలని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రవణ్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌లతో కలసి డివిజన్‌లో పర్యటిస్తూ ధ్వంసమైన మ్యాన్‌హోల్స్‌ను పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ధ్వంసమైన మ్యాన్స్ హోల్స్‌కు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, నూతనంగా రోడ్లు వేసిన చోట రోడ్డుకు సమాంతరంగా మ్యాన్‌హోల్స్‌ను తిరిగి నిర్మించాలని సూచించారు.

## పోషకాహారం ద్వారానే ఆరోగ్య పరిరక్షణ


వ్యాసరచన పోటీలో పాల్గొన్న బాలికలు

**సైదాబాద్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** పోషకాహారం తీసుకోవడం ద్వారానే మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందని శ్రీ సాయినగర్ అంగన్‌వాడి కేంద్రం ఉపాధ్యాయురాలు సుంచు పద్మిని అన్నారు. ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐఎస్ సదన్ డివిజన్ శ్రీ సాయినగర్‌లోని అంగన్‌వాడి కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, మహిళలకు పోషకాహారంపై అవగాహన సదస్సును నిర్వహించారు. పోషకాహారం-ఆరోగ్యం అనే అంశంపై కిషోర బాలికలకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ అనిత, సహాయకురాలు సక్కు తదితరులు పాల్గొన్నారు.